RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 289 పేజీలు : 6 వెల: రూ : 2 శుక్రవారం, 8 - మార్చి 2024

# విద్యార్థులకు అలర్ట్..

## మార్చి 15 నుంచి అన్ని పాఠశాలలకు ఒంటిపూట బడులు



హైదరాబాద్, మార్చి 7 వాస్తవ తెలంగాణ న్యూస్ : ఎండ తీవ్రత పెరుగుతున్న క్రమంలో తెలుగు రాష్ట్రాలు ఒంటిపూట బడులు పెట్టేందుకు సిద్ధమవుతున్నాయి. మార్చి ఆరంభం నుంచే భానుడి భగభగలు బెంబేలెత్తిస్తున్నాయి. సామాన్యులు బయట అడుగు పెట్టాలంటే హడలెత్తిపోతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మార్చి15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాఠశాలలకు ఒంటి పూట బడులు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వం అన్ని విద్యాసంస్థలకు ఉత్తర్వులు జారీ చేసింది. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పాఠశాలల వేళలు నిర్ణయించింది. మార్చి 15 నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ స్కూళ్లు ఒంటిపూట బడులు నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. అయితే పదో తరగతి పరీక్షలు జరిగే పాఠశాలల్లో మాత్రం మధ్యాహ్నం 1 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యార్థులకు క్లాసులు నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. 10వ తరగతి పరీక్షలు ముగిసిన తర్వాత యథాతథంగా ఉదయం పూటే తరగతులు నడుస్తాయని వివరించింది. మార్చి 18 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు తెలంగాణలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్న సంగతి తెలిసిందే. ఏప్రిల్ 24వ తేదీ పాఠశాలలకు చివరి పని దినం కావడంతో ఏప్రిల్ 25 నుంచి వేసవి సెలవులు ఇవ్వనున్నారు.

# గవర్నర్ కోటా ఏం ఎల్ సీ ల నియామకంపై హైకోర్టు తీర్పు..



## గవర్నర్‌కు హైకోర్టు కీలక ఆదేశం

వాస్తవ తెలంగాణ న్యూస్ :గవర్నర్ కోటా ఏం ఎల్ సీ ల నియామకంపై హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. దాసోజు శ్రవణ్, కూర సత్యనారాయణ ఎన్నికను గవర్నర్ పునఃపరిశీలించాలని హైకోర్టు ఆదేశించింది. గతంలో కోదండరామ్, అమీర్ అలీఖాన్ నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన గెజిట్‌ను హైకోర్టు కొట్టేసింది. కేబినెట్ నిర్ణయానికి గవర్నర్ కట్టుబడి ఉండాలని, కొత్తగా ఎమ్మెల్సీల నియామకం చేపట్టాలని ఆదేశించింది. దాసోజు శ్రవణ్, కూర సత్యనారాయణ నియామకాన్ని కొట్టివేసే అధికారం గవర్నర్‌కు లేదన్న హైకోర్టు, కేబినెట్‌కు తిప్పిపంపాలి తప్పా.. తిరస్కరించకూడదని సూచించింది.సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అమీర్ అలీఖాన్‌లను నామినేట్ చేయగా.. ఆమోదముద్ర వేశారు గవర్నర్ తమిళిసై. అయితే.. ఈ అంశాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, సత్యనారాయణ హైకోర్టులో పిటిషన్ వేశారు. కొత్త ఎమ్మెల్సీలతో ప్రమాణ స్వీకారం చేయించొద్దని ఆదేశిస్తూ.. గతంలో విచారణను హై కోర్టు వాయిదా వేసింది.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రవణ్, సత్యనారాయణ నామినేట్ చేస్తూ లిస్టును గవర్నర్‌కు పంపారు. అయితే.. గవర్నర్ తిరస్కరించడంతో దాసోజు శ్రవణ్, సత్యనారాయణ హైకోర్టుకు వెళ్లారు. దీనిపై విచారణ చేపట్టిన రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఈ మేరకు తీర్పు

# టీడీపీ, జనసేన కూటమి మేనిఫెస్టోను నమ్మి మోసపోవద్దు : ఏపీ సీఎం జగన్



అమరావతి వాస్తవ తెలంగాణ న్యూస్ : ఎన్నికలు రాగానే ఆకర్షణీయ పథకాలతో ముందుకు వచ్చే టీడీపీ, జనసేనల మేనిఫెస్టోను ఏపీ ప్రజలు నమ్మొద్దని సీఎం జగన్ మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. అనకాపల్లి జిల్లా పిసినికాడలో 'వైఎస్సార్ చేయూత' నాలుగో విడత నిధులను బటన్ నొక్కి విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు నమ్మడం అంటే కాటేసే పామును నమ్మడమేనని ఎద్దేవా చేశారు.ఎన్నికలు వచ్చినప్పుడే చంద్రబాబుకు బీసీలు గుర్తొస్తారని, బీసీలకు ఆయన చేసిన సేవలు గుండు సున్నాయేనని విమర్శించారు. 2014లో తన మేనిఫెస్టో ను చెత్తబుట్టలో వేసిన ఘనుడని వ్యాఖ్యనించారు. పండంటి బిడ్డ అనే పథకం, పేద గర్భిణిలకు 10 వేలు ఇస్తామని, బడికి వెళ్లే ప్రతి ఆడపిల్లలకు సైకిళ్లు,స్మార్ట్ ఫోన్ ఉచితంగా ఇస్తామన్నారు.మహిళా పారిశ్రామిక వేత్తలకు కుటీర లక్ష్మి అని వాగ్దానం చేసి మరిచిపోయారని దుయ్యబట్టారు. పొదుపుసంఘాల రుణాలు తీర్చకుండా ఎగ్గొట్టారని విమర్శించారు. తాను అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలకు రాజకీయ సాధికారత కల్పిస్తూ, నామినేషన్ పోస్టులు, కాంట్రాక్టులు, 50 శాతం చట్టం చేసి అమలు చేస్తున్నామని

# ఢిల్లీ బయలుదేరిన టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు..



అమరావతి వాస్తవ తెలంగాణ న్యూస్ : టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు మధ్యాహ్నం ఢిల్లీకి బయలుదేరారు. సాయంత్రం బీజేపీ అగ్రనాయకుల తో ఆయన భేటి కానున్నారు. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ కూడా రాత్రికి ఢిల్లీకి వెళ్లనున్నారు. వీరిద్దరు కలిసి కేంద్రమంత్రి అమిత్‌షాను కలువనున్నారు. ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరీ నిన్ననే ఢిల్లీకి చేరుకున్నారు.బీజేపీ పెద్దల నుంచి పిలుపురావడం వల్లే తమ నాయకులు ఢిల్లీకి వెళుతున్నారని టీడీపీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. త్వరలో ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుందడడంతో ఇప్పటికే ఏపీలో టీడీపీ, జనసేనలు కూటమిగా ఏర్పడ్డాయి. ఇందులో భాగంగా 175 అసెంబ్లీ సీట్లకు గాను 118 స్థానాల్లో టీడీపీ 94, జనసేన 24 స్థానాల కేటాయింపు చేసుకున్నారు వీటిలో 94 స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను చంద్రబాబు డిక్లేర్ చేయగా జనసేన 5 స్థానాల్లో అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. ఇంకా మిగిలిన 57 స్థానాల్లో బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలు పంచుకోనున్నాయి.గురువారం ఢిల్లీలో జరుగుతున్న భేటిలో పొత్తుల వ్యవహారం కొలికివచ్చే అవకాశాలున్నాయి. రాబోయే ఎన్నికల్లో అధికార వైసీపీ ఒంటరిగానే పోటీ చేయనున్నది. ఇప్పటికే అభ్యర్థుల కసరత్తును పూర్తి చేసిన వైసీపీ అధ్యక్షుడు, సీఎం వైఎస్ జగన్ అభ్యర్థుల జాబితాను ఒకటి, రెండు రోజుల్లో విడుదల చేయనున్నారు.

# ఉద్యోగాల భర్తీకి 4 కొత్త నోటిఫికేషన్లు జారీ చేసిన ఏపీపీఎస్సీ

APPSC

అమరావతి, మార్చి 7 వాస్తవ తెలంగాణ న్యూస్ : ఏపీ నిరుద్యోగుల కోసం జగన్ సర్కార్ మరో నాలుగు కొత్త నోటిఫికేషన్లను జారీ చేశాడు. నాలుగు ప్రభుత్వ శాఖలకు సంబంధించి మొత్తం 49 పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 4 వేర్వేరు నోటిఫికేషన్‌లను మార్చి 6 (గురువారం) జారీ చేసింది. ఈ నోటిఫికేషన్ల కింద ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు, స్టాటిస్టికల్ ఆఫీసర్లు, ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ పోస్టులు భర్తీకానున్నాయి. వీటిల్లో అత్యధికంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పోస్టులు ఉన్నాయి.నాలుగు నోటిఫికేషన్లలో ఏయే శాఖల్లో ఏయే పోస్టులున్నాయంటే.ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పోస్టులు: 37 అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ పోస్టులు: 5 ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ పోస్టులు: 4 అసిస్టెంట్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ పోస్టులు: 3 వీటిల్లో అటవీశాఖ అధికారి పోస్టుల భర్తీకి సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ ఏప్రిల్ 15 నుంచి ప్రారంభమవుతుంది. మే 5వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతుంది. జోన్ల వారీగా చూస్తే జోన్ 1 లో 8 పోస్టులు, జోన్ 2లో 11 పోస్టులు, జోన్ 3లో 10 పోస్టులు, జోన్ 4లో 8 పోస్టులున్నాయి. వీటిలో ఓసీ కేటగరీకి చెందిన వారికి 14 పోస్టులు కేటాయించగా.. మిగిలిన పోస్టులు వివిధ రిజర్వేషన్ వర్గాలకు కేటాయించారు. బీసీ (ఏ) 3, బీసీ (బి) 3, బీసీ (సీ) 1, బీసీ (డీ) 4, బీసీ (ఇ) 2, ఎస్సీ 7, ఎస్టీ 1, ఈడబ్ల్యూఎస్ కేటగరీకి 3 పోస్టులు ఉన్నాయి. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు అగ్రికల్చర్, బోటనీ, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్, ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్, ఫారెస్ట్రీ, జువాలజీ, హార్టికల్చర్, మేథ్స్ ఫిజిక్స్, స్టాటిస్టిక్స్, వెటర్నరీ సైన్సెస్‌లలో ఏదైనా ఒక విభాగంలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉండాలి.5 స్టాటిస్టికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి ఏప్రిల్ 18 నుంచి మే 8 వరకూ దరఖాస్తులు స్వీకరించనున్నారు. 4 ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ పోస్టులకు ఏప్రిల్ 23 నుంచి మే 13 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. 3 ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్షన్ పోస్టులకు మార్చి 21 నుంచి ఏప్రిల్ 10 వరకూ దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతుంది. ఇటీవలి కాలంలో ఏపీపీఎస్సీ ఎప్పటికప్పుడు నోటిఫికేషన్లు జారీ చేస్తోంది.

# హైలైట్స్

**ఇంద్రకీలాద్రి మహా శివరాత్రి మహెూత్సవాలకు ముస్తాబైంది.** దుర్గా మల్లేశ్వర స్వామికి మంగళస్నానాలు, పెళ్లి కుమారుడు, పెళ్లి కుమార్తెగా అలంకరణ చేశారు. ఇంద్రకీలాద్రిపై మల్లేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని శాంతి కల్యాణ వేదిక వద్ద ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. తొలుత గణపతి పూజను ఆలయ అర్చకులు నిర్వహించగా, ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు దంపతులు, ఈవో కేఎస్ రామారావు దంపతులు హాజరయ్యారు. అనంతరం గంగా పార్వతీ దేవా (దుర్గ) సమేత మల్లేశ్వర స్వామి ఉత్సవ మూర్తులకు పంచామృతాభిషేకాలు, మంగళ స్నానాలు నిర్వహించారు. ఆలయ స్థానాచార్య శివప్రసాద్ శర్మ. ఆలయ ప్రధాన అర్చకులు మల్లేశ్వర శాస్త్రి, వైదిక కమిటీ సభ్యులు, వేద పండితులు కార్యక్రమాలను శాస్త్రోక్తంగా జరిపించారు. అనంతరం స్వామి వార్లను పెళ్లికుమారుడు, పెళ్లికుమార్తెగా ముస్తాబు చేశారు. మల్లేశ్వర స్వామి

## రంజాన్ ఉపవాస దీక్షల క్యాలెండర్ ఆవిష్కరణ



వాస్తవ తెలంగాణ న్యూస్:ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ నెల ప్రారంభం కానుండడంతో ఉపవాస దీక్షల క్యాలెండర్ను గురువారం పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ దంపతులు వారి నివాసంలో ముస్లిం సోదరులతో కలిసి గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## శివరాత్రి బ్రహ్మోత్సవాలకు కాటా దంపతులకు ఆహ్వానం



అమీన్ పూర్,వాస్తవ తెలంగాణ న్యూస్:అమీన్ పూర్ మండలం ఐలాపూర్- కిష్టారెడ్డిపేట గ్రామంలోని శ్రీ పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి ఆలయంలో నేటి నుంచి 13వ తేదీ వరకు నిర్వహించనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని కోరుతూ ఆలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ దంపతులకు గురువారం ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేటి నుండి భీరంగూడ మల్లికార్జున స్వామి ఉత్సవాలు



**ఈనెల 7 నుంచి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు**

-అమీన్ పూర్,వాస్తవ తెలంగాణ న్యూస్: శివరాత్రి సందర్భంగా బీరంగూడ మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రతియేట నిర్వహించే ఉత్సవాలకు ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. ఈ ఉత్సవాలు నిన్నటి నుంచి ప్రారంభమయ్యాయి.బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.ఏర్పాట్లను స్థానిక తహసిల్దార్, ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పర్యవేక్షిస్తున్నారు. ఈనెల 8న జాతర ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు,ఆలయ కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జాతర విజయవంతానికి సూచనలు చేశారు. కళాకారుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో కనుల పండువగా ఉత్సవాలు నిర్వహించనున్నారు. దేవాలయం ముందు క్యూలైన్ల కోసం భారీ కేడ్లు నిర్మించారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని తాగునీరు,మరుగుదొడ్లు, మూత్రశాలలు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు.వాహనాల కోసం పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నారు. గుట్టపై వెళ్లడానికి రోడ్డు మరమ్మతులు చేపట్టారు. ఆలయ ఆవరణలో వ్యాపారులు నిన్న రాత్రి నుండి షాపులు ఏర్పాటు చేసుకుంటున్నారు. వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకుని ఆలయ ఆవరణలో చలువ పందిళ్లు, త్రాగు నీరు వంటి సౌకర్యాలు ఏర్పటు చేశారు.పోలీసు శాఖ బందోబస్తు ఏర్పాట్లు చేసన్నది.ఉత్సవాలకు మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్,ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని ఆలయ ఈవో శశిధర్, ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్ తెలిపారు.

# మర్రిపాడు కె.జి.బి లో ఘనంగా మహిళా దినోత్సవం



మహిళా టీచర్లకు సన్మానం.

మర్రిపాడు(ప్రభాకర్ మేకల//వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :సృష్టికి మూలం మహిళ - గర్భంలో సృష్టిని దాస్తుంది గుండెల్లో కొండంత బాధని దాస్తుందని కె.జి.బి ప్రిన్సుపాల్ లక్ష్మి దేవి అంతర్జాతీయ మహిళదినోత్సవం సందర్భంగా విద్యార్థినిలకు ఉద్భోధించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మర్రిపాడు మండలంలోని కస్తూరిబా కళాశాలలో ప్రిన్సుపాల్ లక్ష్మి దేవి ఆధ్వర్యంలోకళాశాల టీచర్లు,ఎస్.కల్యాణి, డి.రమాదేవి, ఎం.శ్రీదేవి, ఆర్.కృష్ణవేణి, మహతజ్ బేగం, ఎం.భాగ్యలక్ష్మి, మొమిన్, స్వరూప, బి.అశ్విని, బి.పద్మమ్మ విద్యార్థునిలు సమక్షంలోమహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యను బోధించడంలో సమర్ధత చాటుతూ సముచిత స్థానం పొందిన టీచర్లను పదవ తరగతి విద్యార్థినిలు సహచర ఉపద్యాయునిలు ఘనంగా సన్మానించారు. మహిళా ఉపాధ్యాయులకు పూలమాలలు వేసి,శాలువాలు కప్పి, టీచర్లకు బహుమతులు అందజేసి స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సుపాల్ లక్ష్మి దేవి మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. మహిళలను అందరూ గౌరవించాలని, మహిళా అభివృద్ధితోనే కుటుంబాలు బాగుపడతాయని చెప్పారు. మహిళలు ఆత్మ రక్షణ కోసం నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. సమస్య ఏదైనా మహిళలు ధైర్యం గా ఎదుర్కోవాలని చెప్పారు.చదువులో రాణించి ఉన్నత స్థితికి చేరుకొవాలని ఆకాంక్షించారు.అనంతరం కల్యాణి మేడమ్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం మొదట కార్మిక ఉద్యమం నుంచి పుట్టుకొచ్చిందని మహిళా దినోత్సవాన్ని ప్రతి యేటా ఐక్యరాజ్యసమితి నిర్వహిస్తూ వస్తోందని తెలిపారు 1908లో ఈ మహిళ దినోత్సవ పుట్టుకకు బీజాలు ఏర్పాడ్డాయని. ఉద్యోగంలో భాగంగా తక్కువ పని గంటలు, మంచి జీవితం, వివిధ హక్కుల కోసం న్యూయార్క్ లో 15వేల మంది మహిళలు ప్రదర్శన నిర్వహించగా మహిళల డిమాండ్లను దృష్టిలో ఉంచుకుని అమెరికా సోషలిస్ట్ పార్టీ 1909లో జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించాలని ప్రకటించిన.1910లో జరిగిన ఇంటర్నేషనల్ కార్ఫరెన్స్ ఆఫ్ వర్కింగ్ ఉమెన్ సదస్సులో అంగీకరించారని విద్యార్థునిలకు తెలియజేసారు. 1917 యుద్ధ సమయంలో రష్యా మహిళలు 'ఆహారం–శాంతి' డిమండ్ చేస్తూ సమ్మెకు దిగడంతో నాలుగు రోజుల తర్వాత అప్పటి రష్యా సామ్రాట్ నికోలస్‌జా తన సింహాసనాన్ని వదులుకోవాల్సిప పరిస్థితి వచ్చింది. ఆ సమయంలో తాత్కాలికంగా ఏర్పాటైన ప్రభుత్వం.. మహిళలకు ఓటు వేసే హక్కును కల్పించింది. మహిళలు ఈ సమ్మెకు దిగిన రోజు జూలియన్ క్యాలెండర్ ప్రకారం (అప్పట్లో రష్యాలో ఈ క్యాలెండర్‌ను అనుసరించే వారు) ఫిబ్రవరి



23 ఆదివారం. గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం చూస్తే.. మార్చి 8వ తేదీ. అందుకే ఈ తేదీనే ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక దేశాల్లో మహిళాదినోత్సవం అమలవుతోందని మహిళ దినోత్సవాన్ని విశిష్టతను విద్యార్థినిలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సుపాల్ లక్ష్మి దేవి, స్కూల్ ఉపాధ్యాయునిలుఎస్.కల్యాణి, డి.రమాదేవి, ఎం.శ్రీదేవి, ఆర్.కృష్ణవేణి,మహతజ్ బేగం, ఎం.భాగ్యలక్ష్మి, మొమిన్, స్వరూప, బి.అశ్విని, బి.పద్మమ్మ సిబ్బందితో పాటు స్థానిక విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన

## టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి



నెల్లూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :తెలుగుదేశం పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి నేడు నెల్లూరు నగరం ఆర్టీసీ వద్ద అక్కనవారివీధిలో గల ఆయన కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ మాజీ నీళ్ళ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గురించి మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. నెల్లూరు ప్రజలు తరిమేసిన, సీఎం జగన్ తీసేసిన తహసీల్దార్ అనిల్ కుమార్ యాదవ్ నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నాడని దుయ్యబట్టారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిటీ క్రింద పలువురు వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు తమ పరిశ్రమలు ఉండే చోట సీఎస్ఆర్ నిధులను వెచ్చిస్తారని, కానీ వీపీఆర్ కి ఏపీ, తెలంగాణా రాష్ట్రాల్లో అసలు వ్యాపారాలే లేవని అయినప్పటికీ సొంత గడ్డపై మమకారంతో రాజకీయాలతో సంబంధం లేకుండా 2015 నుండే వీపీఆర్ విద్య, వైద్యం, అమృతధార పేరుతో వాటర్ ప్లాంట్లను జిల్లాలో సమకూర్చారని అన్నారు. సీఎస్ఆర్ నిధులతో సంబంధం లేకుండా వందకు పైగా వాటర్ ప్లాంట్లను సమకూర్చారని, సొంత గడ్డకు మేలు చేసేందుకు సైతం ప్రభుత్వ అనుమతులతో ఇప్పుడు సీఎస్ఆర్ నిధులను వేరే ప్రాంతాల్లోనే కాకుండా ఇక్కడ కూడా వెచ్చిస్తున్నారని అన్నారు. సొంత ఊరుకు సేవ చేయాలని తపన పడే వ్యక్తి వీపీఆర్ అని ఇప్పుడు నెల్లూరులో ఆయన పై పోటీకి వచ్చిన విజయసాయిరెడ్డికి కూడా సొంత కంపెనీలు ఉన్నాయని, కానీ ఏనాడైనా ఒక్క రూపాయి ఖర్చు అయినా నెల్లూరుకి పెట్టారా అని ప్రశ్నించారు. ఆఖరికి విజయసాయిరెడ్డి సొంత గ్రామంలో కూడా వీపీఆర్ గారే వాటర్ ప్లాంట్ పెట్టారని గుర్తుచేశారు. నెల్లూరు జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వీపీఆర్ గారు కులాలకు మతాలకు అతీతంగా దైవిక కార్యక్రమాలు చేపడితే అనిల్ కుమార్ యాదవ్ వాటిని పాపాలతో పోలుస్తున్నాడని, అనిల్ కు పిచ్చి పట్టినందువల్లే ఇలా మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేసారు. ప్రజలందరూ పాపాలు చేస్తేనే గుడికి, మసీదుకు, చర్చికి వెళతారా అని ప్రశ్నించారు. అనిల్ కుమార్ యాదవ్ ఎన్ని పాపాలు చేశాడని ప్రతి ఏడాది అయ్యప్పస్వామి మాలధారణ చేస్తున్నాడని అన్నారు. వీపీఆర్ గారు రాజ్యసభ సభ్యులు అయ్యాక వైసీపీ నాశనం అవ్వలేదని, అనిల్ కుమార్ యాదవ్ నీళ్ళ మంత్రి అయి కొవ్వు, మదం ఎక్కువై ఆ పార్టీలో నాయకులను గెలుక్కోబట్టే నేడు వైసీపీకి అభ్యర్థులు కూడా దొరకని దుస్థితి నెలకొందని దుయ్యబట్టారు. అనిల్ జిల్లాలో వైసీపీని సర్వనాశనం చేయబట్టే ఇప్పుడు ఎంపీకి అభ్యర్థి దొరక్క పాపం వైజాగ్ పై ఆశ పెట్టుకున్న విజయసాయిరెడ్డి పరిగెత్తుకుని నెల్లూరుకి రావాల్సి వచ్చిందని అన్నారు. నెల్లూరుకి వచ్చిన విజయసాయిరెడ్డి గారికి ఇక్కడకు వచ్చాక పరిస్థితి అర్థం అయిందని, కనీసం స్వాగతం పలికేందుకు కూడా తగిన స్థాయిలో జనం లేరన్నారు. నెల్లూరులో వీపీఆర్ మూడు లక్షలకు పైగా గెలవబోతున్నారనే విషయం విజయసాయిరెడ్డి గారికి తెలుసని, అయినప్పటికీ ఇప్పుడు గత్యంతరం లేక, ఇక్కడ వైసీపీకి అభ్యర్థి లేక వచ్చారని అన్నారు. అనిల్ కాంగ్రెస్ పార్టీలో పుట్టి పార్టీ మారకుండానే వైసీపీలో ఉన్నారా అని ప్రశ్నించారు. రాజకీయ భవిష్యత్తు ఇచ్చిన దివంగత ఆనం వివేకానందరెడ్డి జయంతి ఫ్లెక్సీలు తొలగించాడని, గతంలో జనసేనలో ఉన్నపుడు తన ఫ్లెక్సీలు తొలగించాడని, వీపీఆర్ వైసీపీలోనే ఉన్న సమయంలో ఆయన జన్మదిన ఫ్లెక్సీలు తొలగించాడని, ఇప్పుడు నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఫ్లెక్సీలు తొలగించాడని, నుడా ఛైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ ఫ్లెక్సీలు తొలగించాడని, అంతటి కుళ్ళుబోతు అనిల్ కుమార్ యాదవ్ అని ఎద్దేవా చేసారు. ఇప్పుడు సిగ్గు లేకుండా నెల్లూరులో ఎప్పుడూ లేనివిధంగా వీపీఆర్ ఇంటి ఎదురుగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో నెల్లూరు సిటీ నియోజకవర్గ నాయకుల ఫోటోలతో సిద్ధం అని ఫ్లెక్సీ కట్టించి అనిల్ శునకానందం పొందుతున్నాడని అన్నారు. అనిల్ కుమార్ యాదవ్ నెల్లూరు జిల్లాలో గంజాయి, బ్లేడ్ బ్యాచ్ లను పెంచి పోషించడమే కాకుండా ఇసుక, సిలికా, క్వార్జ్ లో రోజుకి రెండు కోట్లు నొక్కేస్తున్నాడని, సర్వేపల్లి రీటైనింగ్ వాల్ పేరుతో నూటపది కోట్లు నొక్కేశాడని, ఆఖరికి తుప్పు పట్టిన ఇనుమును కూడా అమ్ముకున్నాడని, కానిస్టేబుల్ ట్రాన్స్ ఫర్లకు కూడా ఐదు లక్షల మేర దండుకున్నాడని అన్నారు. అక్రమంగా నొక్కిన డబ్బుతో ఒళ్ళు, నోరు బలిసి ఇష్టమొచ్చినట్లు ప్రవర్తిస్తే ఎవరూ చూస్తూ ఊరుకోరని హితవు పలికారు. అనిల్ వేషాలు చూడలేకే నరసారావుపేటకు తరిమేశారని, అక్కడ ఎన్ని నియోజకవర్గాలో, మండలాలో, గ్రామాలో లెక్కచూసుకోవాలని, అప్పటికి ఎన్నికలు అయిపోయి ఘోర ఓటమిలో అనిల్ ఉంటాడని అన్నారు. మీసాలు తిప్పుతాం, తొడలు కొడతాం అంటూ సినిమా డైలాగులు కొడితే జనం హర్షించరని అన్నారు. అనిల్ లెక్కలు చుస్తాడంట, లెక్కలు కాదు బొక్కలు చూసే రకం అనిల్ అని దుయ్యబట్టారు. ఎన్నికల కోడ్ వచ్చాక, ఎన్నికలు అయ్యాక ఈ పళ్ళ డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్ చెన్నైలో ఉన్నా లేదా వేరే ఏ ప్రాంతంలో ఉన్నా కూడా ఈయన లెక్కలు చూసేందుకు నరసారావుపేట ప్రజలే కాక నెల్లూరు ప్రజలు కూడా చూస్తారని హెచ్చరించారు.

# మహిళలు ఇందిరాగాంధీని స్ఫూర్తిగా తీసుకొని సామాజిక రాజకీయ చైతన్యం కలిగి ఉండాలి



ఖమ్మం వాస్తవ తెలంగాణ: మహిళలు ఇందిరాగాంధీని స్ఫూర్తిగా తీసుకొని సామాజిక రాజకీయ చైతన్యం కలిగి ఉండాలి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ మహిళలు ఇందిరా గాంధీని, ఆదర్శంగా తీసుకొని రాజకీయ చైతన్యం తో, మహాత్మ సావిత్రి బాయి పూలేను స్ఫూర్తిగా తీసుకొని సామాజిక చైతన్యంతో ముందడుగు వేయాలని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు ఈరోజు కామేపల్లి మండలం కొమ్మి నేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వెలుగు ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు, మెహందీ కార్యక్రమం, ఓటర్ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ మహిళలు పురుషులకు దీటుగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నారని, పాత సాంప్రదాయాలను కట్టుబాట్లను పక్కకు నెట్టి, చదువుకోవాలని, ఇంటికి దీపం ఇల్లాలు అన్నట్లు పిల్లలకు చదువు విజ్ఞానము నేర్పించవలసిన బాధ్యత మహిళలదేనని, రాజకీయ చైతన్యంతో ముందడుగు వేసి దేశ అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగు కమ్యూనిటీ కోఆర్డినేటర్ వీరభద్రం, మండల ఏపీఎం సురేంద్రబాబు, అనురాధ నాగేంద్రబాబు, మల్లయ్య వంశీ అంగన్వాడీ టీచర్స్ ఆశా వర్కర్లు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు

# కూరెళ్ళ రజితకు ఉత్తమ ఏఎన్ఎం అవార్డు



రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :రామన్నపేట మండలంలోని మునిపంపుల గ్రామ పిహెచ్సి పరిధిలోని వెల్లంకి సబ్ సెంటర్ లో ఏఎన్ఎం గా పనిచేస్తున్న కూరెళ్ళ రజితకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయి ఏఎన్ఎం అవార్డును గురువారం ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ కృష్ణవేణి, సిడబ్ల్యూసి చైర్మన్ జయశ్రీ జిల్లా కేంద్రంలో అందజేశారు. ఈ సందర్భంగా మునిపంపుల పరిధిలోని ఏఎన్ఎంలు, డిఎం అండ్ హెచ్ ఓ, వైద్య సిబ్బంది, వెల్లంకి, సర్నెనిగూడెం గ్రామాల ఆశాలు, అంగన్వాడీలు, గ్రామ ప్రజలు రజితకు శుభాకాంక్షలు తెలిపారు.

# గౌతమ్ నగర్ డివిజన్లో మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్ కు కార్పొరేటర్ వినతి



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజ్గిరి :మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, జోనల్ కమిషనర్ రవి కిరణ్ ను కలిశారు. గౌతమ్ నగర్ డివిజన్లో అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్ కు కార్పొరేటర్ సునీతరామ్ యాదవ్ వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటూ అనని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ మేకల సునీత రామ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బైరు అనిల్, సిద్ధిరాములు, నర్సింగ్, బిక్షపతి, నరహరి రావు, మల్లేష్ యాదవ్, పంగ కిషన్, బీ. గణేష్ నాయక్ , సుధాకర్, రాజా తదితరులు పాల్గొన్నారు

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీపీ మంగీలాల్




కూసుమంచి వాస్తవ తెలంగాణ :తిప్పారెడ్డిగూడెంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను శంకుస్థాపన చేసిన ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్. తిరుమలాయపాలెం మండల పరిధిలోని తిప్పారెడ్డిగూడెం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి ఆదేశాల మేరకు మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం జరిగిందని ఈ సందర్భంగా తిప్పరెడ్డిగూడెం గ్రామంలో డ్రైనేజీ కాలువలకు సంబంధించిన పనులను ప్రారంభించడం జరిగిందని అన్నారు. పాలేరు నియోజకవర్గ అభివృద్ధి కోసం రెవెన్యూ ,గృహ నిర్మాణ ,సమాచార శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు ప్రత్యేకంగా గ్రామాల్లోని అభివృద్ధి కొరకు ప్రత్యేక చొరవ తీసుకున్నారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్ నాయక్, మాజీ సర్పంచ్ వేల్పుల జయమ్మ వీరన్న, పోట్ల సూర్యచంద్రం, శోభన్ రావు, పోలేపోంగు శ్రీను, పోలే పొంగు వెంకటేష్, పోలే పొంగు ఉప్పలయ్య, వాసయ్య ,రాంమల్లు, బ్రహ్మయ్య, శ్రీనివాస్,వెంకన్న, వాసు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయ-ణఖేడ్ మున్సిపల్ పరిధిలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నారాయణఖేడ్ పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్ లో కార్యక్రమాలన్నీ నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి పాల్గొని మహిళా శక్తి నీ గుర్తు చేశారు.అనంతరం మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ మహిళా ఉద్యోగస్తులకు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ. సృష్టికి మూలం అమ్మ వారికీ శతకోటి వందనాలు.ఒక మగవాడి విజయానికి మూలం ఒక మహిళా అని గుర్తు చేశారు.మహిళా అందరూ ఉపాధి ఉద్యోగ రాజకీయ స్వయంకృషి రంగలో రాణించాలని అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మొత్తం మహిళా నాయకులు ఎమ్మెల్యే సతీమణి అనుపమ సంజీవరెడ్డి , ఎంపీపీలు చాంది భాయ్. మోతిబాయ్. సర్పంచ్లు పల్లవి స్వప్న.నాయకులురాలు జ్యోతి.వాణి. అపర్ణ. జయశ్రీ.ప్రతిభ.మహిళా టీచర్ లు ఆశ వర్కర్ లు అంగన్వాడీ కార్యకర్తలు .అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



సూర్యాపేట టౌన్, మంగళవారం 07 (వాస్తవ తెలంగాణ న్యూస్) : చీవేముల మండలం ఉంద్రుగొండ సమీపంలోని శ్రీ స్వామినారాయణ్ గురుకుల్ పాఠశాలలో జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సూర్యాపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించి మాట్లాడుతూ ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు పూజలు అందుకుంటారు. మహిళలకు సమాన గౌరవం కల్పించి పట్టించుకున్నప్పుడే ఆ సమాజం బాగుంటుందని దీని దృష్టిలో పెట్టుకునే ప్రభుత్వాలు కూడా మహిళల ప్రగతికి పెద్దపీట వేస్తున్నారని మహిళల చదువు కోసం ఉద్యోగాల కోసం ప్రత్యేక అవకాశాలను కల్పిస్తున్నారని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని తెలియజేశారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఆనంద్ గారు మాట్లాడుతూ రంగం ఏదైనా ఉన్నత శిఖరాలను చేరుకొని పురుష శక్తికి తామేమి తీసిపోమని చాటి చెబుతోంది శ్రీ శక్తి అన్ని తాము ఇంటికే పరిమితం కాదంటూ పురుషులకు దీటుగా విజయం సాధిస్తున్నారని." కార్యేషు దాసి.... కరణేషు మంత్రి.... భోజ్యేషు మాతా శయనేషు రంభ "అని చెప్పినట్టుగా ప్రతి మగాడి విజయంలో శ్రీ పాత్ర లేనిదే అతనికి మనుగడే లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. పలు రకాలైన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ హర్థిక్ ఉపాధ్యాయుని బృందం తదితరులు పాల్గొన్నారు.

# మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ గారి నెల్లూరులో ఈ నెల 9వ తేదీ జరిగే సభను విజయవంతం చేయండి

**భారతీయ జనతా యువమోర్చా బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరి మనోజ్ కుమార్**



గూడూరు, వాస్తవ తెలంగాణ :భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి గారి ఆదేశాల మేరకు ఈనెల తొమ్మిదో తేదీన శనివారం సాయంత్రం మూడు గంటలకు నెల్లూరులోని వి ఆర్ సి గ్రౌండ్ నందు జరిగే బహిరంగ సభను బిజెపి కార్యకర్తలు అందరూ విజయవంతం చేయాలని బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ కోరారు, ఈ బహిరంగ సభకు మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ మరియు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి మరియు బిజెపి పెద్దలు అందరు పాల్గొంటారని, గూడూరు నియోజకవర్గ మరియు తిరుపతి జిల్లా నుండి కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు, కేంద్రంలో మరొకసారి రాష్ట్రంలో ఒకసారి బిజెపికి అవకాశం ఇవ్వాలని, మూడోసారి కూడా నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అవుతారని అదేవిధంగా రాష్ట్రంలో వైసిపి రాక్షస పాలను అంతం చేయాలని బీజేపీకి అవకాశం ఇవ్వాలని అందుకోసం ఈ బహిరంగ సభలో పెద్దలు ఎన్నికలకు ఏ విధంగా సంసిద్ధమవ్వాలో దిశా నిర్దేశం చేస్తారని ఆయన అన్నారు

# సొంగా కు అడుగడుగున హారతులతో ఘన స్వాగతం



చింతలపూడి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : చింతలపూడి పట్టణంలో టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థి సొంగా. రోషన్ కుమార్ సుడిగాలి పర్యటన చేశారు. పట్టణంలోని ఏ ఏరియా కి వెళ్లి పర్యటించిన ముందుగా కార్యకర్తలతో నాయకులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు .ఎక్కడికి వెళ్లినా, ఎవరు ఇంటి తలుపు తట్టినా మహిళలు హారతులతో ఘన స్వాగతం పలికారు. ఏ వీధికి వెళ్ళిన ప్రజలు రోడ్లు డ్రైనేజీలు సిసి రోడ్లు వారి సమస్యలను టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థి రోషన్ కి ప్రజలు ఏకరూపెట్టారు. అలాగే రోడ్లపై వ్యాపారస్తులను స్వయంగా దగ్గరికి వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి సొంగా. రోషన్ కుమార్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల అనంతరం టిడిపి జనసేన పార్టీలు అధికారం చేపట్టబోతున్నాయని, ప్రజా సమస్యల పట్ల ప్రత్యేకమైన దృష్టి పెడతానని ఈ ఐదు సంవత్సరాల్లో చింతలపూడి నియోజకవర్గంలో ఎన్నో సమస్యలు గ్రామాల్లో పరిష్కారం కాలేదని, ప్రజల్లోకి వెళ్తుంటే సమస్యలు ఏకరూపెడుతున్నారని, నేను గెలిచిన అనంతరం వాటన్నిటిని పరిష్కరించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాననీ అన్ని సమస్యలను త్వరితగతిన పూర్తి చేయటానికి నేను ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ మాజీ కన్వీనర్ జగ్గవరపు. ముత్తారెడ్డి , మండల పార్టీ కార్యదర్శి కొండ్రు దేవా,పట్టణ టిడిపి అధ్యక్షుడు పక్కాల. వెంకటేశ్వరరావు, కార్యదర్శి బోడ నాగభూషణం, జనసేన నాయకులు తూము విజయ్ కుమార్, టిడిపి నాయకులు కొత్తపూడి శేషగిరిరావు, తాటి అప్పారావు, ఐ టిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు బోడ. అనిష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యోగా తోనే మానసిక ఉల్లాసం :కలెక్టర్ లక్ష్మీశా

**ప్రభుత్వ ఉద్యోగులు మానసిక ఒత్తిడిని జయించడానికి ప్రతి రోజూ యోగా చేయాలి: జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ**



గూడూరు, వాస్తవ తెలంగాణ : తిరుపతి జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడు తూ, ప్రభుత్వఉద్యోగులు వారి దైనందిన జీవితంలో ఉద్యోగ బాధ్యతలతో పాటు, వారి మానసిక ఆరోగ్యం, శారీరక ఆరోగ్యం సమతుల్యంగా ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ, అందు కోసం ప్రతి రోజూ వారి మానసిక, శారీరక ఆరోగ్యం కొరకు ఒక గంట యోగా చేయాలి అని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీ శ తెలిపారు. గురువారం ఉదయం స్థానిక ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు కలెక్టరేట్ ఉద్యోగులు, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగుల కొరకు జిల్లా కలెక్టర్ యోగా కార్యక్రమాన్ని నేడు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు వారి దైనందిన జీవితంలో ఉద్యోగ రీత్యా, కుటుంబ రీత్యా మానసిక ఒత్తిడికి గురి అవుతుంటారు అని, వాటిని అధిగమించి ఆత్మ స్థైర్యంతో, ఆరోగ్యంగా ఉండడానికి రోజు ఒక గంట యోగా, ధ్యానం చేయడం ద్వారా సాధ్యమని, ఉద్యోగుల సంక్షేమం ధ్యేయంగా నేడు ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందనీ, ప్రతి రోజూ ఉదయం 6 గం. నుండి 7 గం. ల వరకు ఉద్యోగులు యోగా కార్యక్రమంలో పాల్గొని వారి మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. మనం తీసుకొనే ఆహారంపై కూడా మన ఆరోగ్యం ఆధార పడి ఉంటుంది అని, పలు ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించారు. రోజు యోగా చేయడం ద్వారా మానసిక ఉల్లాసం తో పాటు ఆత్మ స్థైర్యం పెంపుదల అవుతుందని ఈ సదవకాశాన్ని కలెక్టరేట్ ఉద్యోగులు, వివిధ ప్రభుత్వ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అనంతరం యోగా కార్యక్రమంలో కలెక్టర్ గారు, జెసి శుభం బన్సల్, డి ఆర్ ఓ పెంచల కిషోర్, ఎస్డిసి లు భాస్కర్ నాయుడు, చంద్ర శేఖర్ నాయుడు, మురళి, కలెక్టరేట్, తదితర ఉ

# మహిళల కోసం ప్రత్యేక చట్టాలు

**జూనియర్ సివిల్ జడ్జి మధు బాబు చింతలపూడి**




చింతలపూడి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండి స్ఫూర్తి దాయకంగా ఉండాలని చింతలపూడి జూనియర్ సివిల్ జడ్జి సి .మధు బాబు సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐ సి డిఎస్ కార్యాలయంలో మహిళా దినోత్సవం సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్జ్ మధు బాబు మాట్లాడుతూ మహిళల కోసం ప్రత్యేక చట్టాలు ఉన్నాయి అని,మహిళలు ధైర్యంగా సమస్యల పై న్యాయ పోరాటం చేయవచ్చు అనీ అన్నారు. మహిళ చట్టాలపై అందరికీ అవగాహన ఉండాలి అని సూచించారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ పి వో మాధవి,న్యాయ వాదులు ఫరూక్,డేవిడ్ రాజు,సోషల్ వర్కర్ ఎండీ అక్బర్ అలి లు మరియు అంగన్ వాడి సూపర్ వైజర్లు పాల్గొన్నారు.




కోట (వాస్తవ తెలంగాణ): తిరుపతి జిల్లా కోట మండలం కేశవరం గ్రామము నందు బాల్ రక్షాభారత్(సేవ్ ది చిల్డ్రన్) వారి ఆధ్వర్యంలో నోకియా వారి సహకారంతో మల్లె సాగు వ్యవసాయం నందు ఆధునిక పద్ధతులు మరియు మార్కెటింగ్ పద్ధతులు పై మహిళల

# శిక్షణా కార్యక్రమం.

రైతులకు 3 రోజుల శిక్షణా కార్యక్రమం ముగించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు బాల్ రక్షా భారత్ అసిస్టెంట్ మేనేజర్ కె.ఎం.రంగనాధన్ , అగ్రికల్చర్ అసిస్టెంట్ సాయి మహేష్ గ, పంచాయతీ సెక్రటరీ మహేష్ మరియు సేవ్ ది చిల్డ్రన్ సూపర్వైజర్ పాపారావు గారు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ సాయి మహేష్ మాట్లాడుతూ మల్లెపూల వ్యవసాయం నందు అధునాతన పరికరాలైన డ్రోన్ లను ఉపయోగించడం ద్వారా పిచికారి చేయడంలో చాలా ఉపయోగకరంగా ఉంటుందని తద్వారా దిగుబడులు ఎక్కువగా సాధించి ఆదాయ మార్గాలు పెంచుకొని మహిళలు వారి కుటుంబ అభివృద్ధికి దోహదపడుతుదని మరియు తమ పిల్లల అభివృద్ధికి మార్గం కల్పిచుతుందని తెలియచేయడం జరిగింది

# వైఎస్ఆర్ చేయూత కింద జిల్లాలో ఈ ఏడాది 1,14,874 మందికి రూ. 215.39 కోట్లు.

**ఏలూరు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్**

ఏలూరు, మార్చి, 7 వాస్తవ తెలంగాణ న్యూస్ : ఏలూరు జిల్లాలో వై.ఎస్.ఆర్. చేయూత పథకం 4వ విడత సాయం కింద 1,14,874 మంది అర్హులైన లబ్ధిదారులకు రూ. 215.39 కోట్లను మహిళల బ్యాంకు ఖాతాలకు ప్రభుత్వం జమ చేసిందని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు. గురువారం ఏలూరు కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, డిఆర్ డిఏ పిడి డా. ఆర్ విజయరాజు, మెప్మా పీడీ ఇమ్మానియేల్, పశు సంవర్ధకశాఖ జెడి డా. జి. నెహ్రూబాబు, పలువురు చేయూత లబ్ధిదారులు తో కలిసి అనకాపల్లి జిల్లా కశింకోట మండలం పిసినికాడ నుండి రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి నాల్గో విడత చేయూత పథకం ప్రారంభ ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పిసినికాడ నుంచి సిఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కిన అనంతరం ఏలూరు జిల్లాకు సంబంధించిన 4వ విడత వై.ఎస్.ఆర్. చేయూత పథకం కింద 1,14,874 మంది బ్యాంకు ఖాతాలకు 215.39 కోట్ల రూపాయలను జమ చేసిన నమూనా చెక్కును జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదగడానికి చిన్న తరహా వ్యాపారాలు, పాడి గేదెలు, గొర్రెలు , బట్టలు, కిరాణా షాపులు తదితర వ్యాపారాలు ఏర్పాటు చేసుకుని కుటుంబ జీవనోపాదిని మెరుగుపరుచుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమంలో భాగంగా వై.ఎస్.ఆర్. చేయూత పథకం ద్వారా బి.సి., ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మహిళలకు ఏడాదికి రూ. 18,750 ప్రభుత్వం అందజేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే 3 విడతల్లో చేయూత ఆర్థిక సాయం కింద రూ. 561.53 కోట్లు అందించగా ఈ రోజు 4వ విడత సాయం కింద రూ. 215.39 కోట్లు అందించడం



జరిగిందన్నారు. వై.ఎస్.ఆర్. చేయూత 4వ విడతలో ఏలూరు జిల్లాలో చింతలపూడి నియోజకవర్గంలో 18,089 మంది మహిళలకు రూ. 33.92 కోట్లు, దెందులూరు నియోజకవర్గంలో 15,912 మంది మహిళలకు రూ. 29.84 కోట్లు, గోపాలపురం నియోజకవర్గంలోని ద్వారకా తిరుమల మండలంలో 4202 మంది మహిళలకు రూ. 7.88 కోట్లు, కైకలూరు నియోజకవర్గంలో 16107 మంది మహిళలకు రూ. 30.20 కోట్లు, నూజివీడు నియోజకవర్గంలో 19131 మంది మహిళలకు రూ. 35.87 కోట్లు, పోలవరం నియోజకవర్గంలో 19063 మంది మహిళలకు రూ. 35.74 కోట్లు, ఉంగుటూరు నియోజకవర్గంలో 10519 మంది మహిళలకు రూ. 19.72 కోట్లు, ఏలూరు నియోజకవర్గంలో 11851 మంది మహిళలకు రూ. 22.22 కోట్లు విడుదల అయ్యాయన్నారు.

# నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయ సాయి రెడ్డి పరిచయ కార్యక్రమానికి హాజరైన

**జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి..**

నెల్లూరు, వాస్తవ తెలంగాణ :నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేణుంబాక విజయ సాయి రెడ్డి పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులుగా విజయసాయి రెడ్డి రాష్ట్రానికి అందించిన సేవలను పలువురు నాయకులు వివరించారు. ఈ సందర్భంగా విజయసాయి రెడ్డి మాట్లాడుతూ. నెల్లూరు ఎంపీ స్థానానికి పోటీ చేస్తుండడంతో పురిటి గడ్డ రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని తెలిపాడు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. నెల్లూరు జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 7 అసెంబ్లీ స్థానాలతో పాటుగా.. ఎంపీ స్థానాన్ని కూడా కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ. విజయసాయి రెడ్డి మన నెల్లూరు జిల్లా పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తుండడంతో వైఎస్ఆర్



కాంగ్రెస్ పార్టీలో నూతన ఉత్సహం నెలకొందని తెలిపారు విజయ సాయి రెడ్డి ఎంపీగా నెల్లూరు జిల్లా సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తుందని అన్నారు ప్రతి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త, నాయకులు.. కష్టపడి పనిచేసి విజయసాయి రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారులి

# పేదల సంక్షేమమే జగన్ ఎజెండా.

**చింతలపూడి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంభం. విజయరాజు.**

చింతలపూడి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : చింతలపూడిలో వైయస్సార్ పార్టీ బూత్ కన్వీనర్ల సమావేశం పట్టణంలోని వీకెఎం



ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా చింతలపూడి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు మాట్లాడుతూ మన అధినేత జగనన్న యుద్ధానికి సిద్ధంగా ఉండమని మన పార్టీ కార్యకర్తలకు నాయకులకు సూచించారని, ఇంకా యుద్ధానికి మనకు ఎంతో సమయం లేదని మనందరం బూత్ స్థాయిలో సిద్ధంగా ఉండాలని, జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు మనకు శ్రీరామరక్ష అని, బూత్ స్థాయిలో ప్రతి ఇంటికి మన కార్యకర్తలు నాయకులు వెళ్లి, జగనన్న ఇచ్చిన సంక్షేమ పథకాలను ఒకసారి ప్రతి ఇంటిలో గుర్తుచేసి, మరల ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు మరిన్ని మనకు అందాలంటే జగనన్న ను మరల మనం ముఖ్యమంత్రిగా చేసుకోవాలని వారికి మనం తెలియజేసి, ఓటర్లలో చైతన్యం నింపాలని కోరారు. ప్రతి లబ్ధిదారుడు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తే, మన పార్టీ అఖండ విజయంతో గెలవడం ఖాయమని, ఎక్కడైనా ఏమైనా ఇబ్బందులు ఉంటే, నన్ను సంప్రదిస్తే నా వంతు సమస్యను పరిష్కరించడానికి నేను ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని విజయరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి జడ్పిటిసి నీరజ, కామవరపుకోట జడ్పిటిసి కడిమి రమేష్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు బొడ్డు. వెంకటేశ్వరరావు, మండలపు సాయిబాబా , లింగపాలెం మండల పార్టీ అధ్యక్షుడు కొఠారి. మోహన్ రావు, మాజీ జెడ్పిటిసి ఖాదర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా సాధికారత దినోత్సవం ఘనంగా జరుపుకున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు.







ఆలూరు మార్చి 07 వాస్తవ తెలంగాణ న్యూస్: ఆలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో మహిళా సాధికారత కోఆర్డినేటర్ సుశీల అంతర్జాతీయ మహిళా సాధికారత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ మహిళల హక్కులు, చట్టాలు, సమాజంలో వారి ప్రాధాన్యతను ఆయన వివరించారు. మహిళలు ప్రస్తుతం అన్ని రంగాలలో రాణిస్తున్నారని సమాజ దేశాభివృద్ధికి మహిళలు ప్రాధాన్యత ముఖ్యమైనదని ఆయన వివరించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారతకు కోఆర్డినేటర్ సుశీల మాట్లాడుతూ భారతదేశంలో మహిళలకు ఇంకా స్వాతంత్రం రాలేదు అన్నారు. ఎక్కడ చూసినా మహిళలపై అత్యాచారాలు అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయి అవి అన్ని రూపుమాపి మహిళలకు ఎక్కడకు వెళ్లిన ఎలాంటి ఆపద కలగకుండా చేసినప్పుడే వారికి స్వాతంత్రం వచ్చిందని అనుకోవాలి అని అన్నారు. కావున మహిళల కొరకు ప్రభుత్వాలు కఠినచర్యమైన చట్టాలను రూపొందించి మహిళలపై అఘాయిత్యాలు అత్యాచారాలు దౌర్జన్యాలు చేసేవారి గుండెల్లో రైళ్లు పరిగెత్తే విధంగా చట్టాలను రూపొందించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మాధవి, అధ్యాపకులు రాఘవేంద్ర, చిరంజీవి, ముద్దప్ప, మహిళా సాధికారత కోఆర్డినేటర్ సుశీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రికార్డ్ సహాయకులు శేఖర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బీటెక్ సిమ్ 1 పరీక్షల్లో సత్తా చాటిన ఉదయగిరి విద్యార్థిని

ఉదయగిరి అభయం ప్రతినిధి :సిమ్ ఒకటి పరీక్షల్లో ఉదయగిరి విద్యార్థిని కంభంపాటి జయ శ్రీ సత్తా చాటారు నెల్లూరులోని ఓ కళాశాలలో మొదటి సంవత్సరం బిటెక్ సిఎస్సి గ్రూప్ లో గురువారం విడుదలైన ఫలితాలలో 10కి9.69. పాయింట్లు సాధించి ఉత్తమ విద్యార్థినిగా నిలిచారు జర్నలిస్టు కుటుంబానికి చెందిన ఈ విద్యార్థిని మంచి పాయింట్ సాధించినందుకు తోటి జర్నలిస్టులు అభినందనలు తెలియజేశారు

# ఈవీఎం యంత్రాలపై అవగాహన




ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల దృశ్య ఓటర్లకు ఈవీఎం యంత్రాలపై అవగాహన కార్యక్రమం జరిగింది ఉదయగిరి పట్నంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ఓటర్లకు సెక్టార్ అధికారి సురేష్ ఎంపీడీవో ఈశ్వరమ్మ అవగాహన కల్పించారు ఆమె మాట్లాడుతూ తమ ఓటు ఎవరికి వేశారు ప్రజలు వి.వి ప్యాట్ ద్వారా తెలుసుకోవచ్చు అన్నారు ఈవీఎం పనితీరుపై అపోహలు పెట్టుకోవద్దన్నారు

# 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్నబీసీలకు 5వేలు పెన్షన్ ఇస్తామన్న చంద్రబాబు ఎస్సీలు మైనార్టీలు అర్హులు కారా.

**మాజీ ఎంపీటీసీ హనుమంతు.**

ఆలూరు మార్చి 07 వాస్తవ తెలంగాణ న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఒక సభలో మాట్లాడుతూ 50 సంవత్సరాలు వయసు దాటిన బీసీలకు5 వేలు రూపాయలు పెన్షన్ ఇస్తానని సభలో మాట్లాడడం జరిగింది. అయితే ఎస్సీలు మైనార్టీలు చంద్రబాబు నాయుడు ఇచ్చే ఐదు వేల రూపాయల పెన్షన్ కి అర్హులు కాదా అని మరకట్టు మాజీ ఎంపీటీసీ హనుమంతు ఒక ప్రకటన ద్వారా చంద్రబాబు నాయుడు ని ప్రశ్నించారు. ఈ విధంగా తన ప్రచారంలో బీసీలకు మాత్రమే అని ప్రచారం చేసుకుంటే రాష్ట్రవ్యాప్తంగా దళితులు మైనారిటీలు ఆగ్రహానికి గురై తెలుగుదేశం పార్టీకి ఓటు వేయకుండా ఇతర పార్టీల వైపు మొగ్గు చూపే ప్రమాదమున్నది కావున తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమీపంలో ఇలాంటి మాటలు మాట్లాడడం సబబు కాదు అని ఆయన అన్నారు. బీసీలను ఒక్కటే ఆయన గొప్పగా సహాయం చేస్తారని అనుకుంటే ప్రతి మా కులాల వారు వ్యతిరేకంగా పనిచేస్తారు. కావున తాను మొన్న సభలో మాట్లాడిన మాటలు ఉపసంహరించుకొని రాష్ట్రంలో ఉన్న బడుగు బలహీన వర్గాల వారికి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ముస్లిం మైనారిటీ ఎస్సీ ఎస్టీ బీసీలకు 5 వేలు పెన్షన్ ఇస్తానని ప్రకటన చేయాలని లేనిపక్షమున ముస్లిం మైనారిటీ ఎస్సీ ఎస్టీలు ఆయనకు వ్యతిరేకంగా తమ నిర్ణయం తీసుకునే విధంగా ఉంటుందని ఆయన అన్నారు. కావున ఇకనైనా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తాను మన సభలో మాట్లాడిన మాటలు గమనించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఐదు వేల పెన్షన్ ఇస్తానని హామీ ఇవ్వాలని ఆయనను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆలూరు వైసీపీ సమన్వయకర్త విరుపాక్షి కి గుమ్మనూరు జయరాములు విమర్శించే అర్హత లేదు గుమ్మనూరు నారాయణస్వామి.

ఆలూరు మార్చి 07 వాస్తవ తెలంగాణ న్యూస్: ఆలూరు నియోజకవర్గంలో మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం చేసిన





సేవలు మరెవ్వరూ చేయలేదని తెలుగుదేశం పార్టీ నాయకులు గుమ్మనూరు నారాయణస్వామి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గుమ్మనూరు నారాయణ దేవరగట్టు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు తదితరులు ఆలూరు రోడ్డు భవనాల అతిథి గృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా హాల హర్వి జడ్పిటిసిలింగప్ప మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త విరూపాక్షి జయరామ్ ను విమర్శించడం సరి కాదన్నారు. ఎంఎల్ఏ కూడా కాలేదు కేవలం సమన్వయకర్త గానే వ్యవహరిస్తున్నారు అలాంటి వ్యక్తి మాజీ మంత్రి గుమ్మనూరు కుటుంబాన్ని విమర్శించే అర్హత ఆయనకు లేదన్నారు. అదేవిధంగాజయరామ్ నీకు జెడ్పీటీసీ గా గుర్తింపు ఇచ్చింది మరచిపోయావా రాజకీయంగా గుర్తింపు ఇచ్చింది జయరామ్ అనే విషయాన్ని మరచిపోవద్దు జయరామ్ గూర్చి మాట్లాడే అర్హత నీకు లేదు. కాబట్టి మాకు కూడా జీలమనేను కాబట్టి ప్రజలు కూడా నిన్ను ఏరోజు గుర్తుపెట్టుకో లేరు ఎందుకంటే విమర్శించేటప్పుడు ఆ మంచి మంచి వేరే ష్,శ్రీనివాసులు, నారాయణ స్వామి, ఈరన్న, వీరాంజనే-యులు, నాగేంద్ర, మంజు, మల్లికార్జున, పాల్గొన్నారు. రాజశేఖర్ రెడ్డి గుర్తించి జయరామ్ ను పిలిపించిపార్టీ లోకి చేర్చుకున్నారు.అయిన మరణానంతరం జగన్ ప్రతి పక్షం లో ఉన్న జయరామ్ కష్టాల్లో ఉండి కూడా 2019 ఎంఎల్ఏ ,మంత్రి గా మంచిపేరు తెచ్చుకున్నారు.వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎంఎల్ఏ గా అభిస్తునదన్నారు'2024 ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపారు. జగన్మోహన్ రెడ్డి ఎం పి గా పోతే బాగుంటుందన్నారు. అయితే గుమ్మనూరు జయరాం ఎక్కడి నుంచి అయినా నేను ఎమ్మెల్యే గానే పోటీ చేస్తాననిచెప్పిన మేరకు, రాయదుర్గం టిక్కెట్ ఇస్తామన్నారు.ఆలూరు కు ఎం ఎల్ ఏ ఇవ్వనని జగన్ చెప్పారు.వైసిపి లో న్యాయం జరగదని గ్రహించిన తర్వాత గుబునూరు జయరామ్ మనసు మార్చుకొని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును కలిసి విషయం తెలియజేశారు అప్పుడు ఆయన రెండు జిల్లాలో టీడిపి బలోపేతం అవుతుందని భావించి గుంతకల్ లో బిసి ఓటర్లుఅధికంగా ఉన్నందున గుంతకల్లులోనే పోటీ చేయాలని చంద్రబాబు నాయుడు ఆదేశించారు.ఆలూరు లో ఈ సారి ఎవరై తే తెలుగుదేశం పార్టీ తరఫున నిలబడతారో వారిని గెలిపి స్తాం అని అన్నారు.జయరామ్ అన్ని వర్గాలను కలుపుకు పోయారాన్నారు.వివాదాలు,గొడవలు లేకుండా వాల్మికి,కురువాలు కలసి మెలసి ఉన్నారన్నారు .ప్రతి ఒక్కరికీ పదవులు ఇచ్చారు.సమన్వయ కర్త గా నియమించినందుకు విరుపాక్షి వద్దకు వెళ్లారు.జయరామ్ గూర్చి భయాందోళనకు గురిచేస్తున్నారు. వంట ఏజెన్సీ వాళ్ళని తొలగించారు ఖచ్చితంగా ఒడిస్థాం రాజకీయ అవగాహన లేదు ఆలూరులో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తాం ఇది సత్యం అని వారన్నారు.

# క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ సైన్స్ ఏక్సిబిషన్

రామన్నపేట – వాస్తవ తెలంగాణ న్యూస్ :రామన్నపేట మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో ప్రైమరీ విద్యార్థులచే గురువారం సైన్స్ ఏక్సిబిషన్ ప్రోగ్రాం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పర్యావరణం, జల వనరుల సంరక్షణ, వాతావరణ కాలుష్యం, ఖగోళ, జీవ, రసాయన ఎరువులు, భూసార పరిరక్షణ, కలుషిత ఆహారం, అడవుల పరిరక్షణ, ఆరోగ్య సమస్యలు తదితర అంశాలపై వినూత్న రీతిలో ప్రదర్శనలు నిర్వహించి సందర్శకులను ఆకట్టుకున్నారు. పాఠశాల తల్లిదండ్రులతో పాటు పలువురు ప్రముఖులు విద్యార్థుల ప్రదర్శనను తిలకించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ జె.మణి, ఉపాధ్యాయులు రషీద్, మురళి, నరేష్, ప్రవీణ్, అస్మా, సుమయా, పూనమ్,లావణ్య, కరుణ, మమత, శ్రావణి, శ్వేత,




సుచరిత తదితరులు పాల్గొన్నారు

# ఆల్ కార్ డ్రైవర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**– గౌరవాధ్యక్షులుగా తుంబూరు దయాకర్ రెడ్డి**

ఖమ్మం : ఖమ్మంజిల్లా ఆల్ కార్ డ్రైవర్స్ అసోసియేషన్ 2024-2026కి గాను నూతన కమిటీ ఎన్నికైంది. అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ వ్యవస్థాపకులు, ముఖ్యసలహాదారులు ఎన్. విజయవర్మ ఆధ్వర్యంలో కమిటీని ఎంపిక చేశారు. ఈ కమిటీలో జిల్లా అధ్యక్షులుగా పి. పాపారావు, జిల్లా ఉపాధ్యక్షులుగా డి. శ్రీనివాస్, జిల్లా కార్యదర్శిగా ఎన్. జీవనసాగర్, కోశాధికారిగా సాయికృష్ణ, సంయుక్త కార్యదర్శిగా డి. చంటి, జిల్లా సహాయ కార్యదర్శులుగా ఎస్.కె. రసూల్, జి.స్వామి, కార్యవర్గసభ్యులుగా ఎస్.కె. దస్తగిరి, సత్తిబాబు, బాబు, మధు, విజయ్, వీరా, సురేష్ తదితరులు



ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి పొంగులేటి తరఫున అసోసియేషన్ అభివృద్ధికి సహాయసహకారాలను అందిస్తామని హామీ ఇచ్చారు.

# అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఖేఢ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో గురువారం ఇంద్ర నగర్ కాలనీ మర్వాడీ గల్లీ పా-ఠశాల మరియు అంగన్వాడీ సెంటర్ ఆకస్మికంగా తనిఖీ అదనపు గది ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి చేతుల మీదుగా పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు.అనంతరం ఖేడ్ మున్సిపాలిటీ కేంద్రంలో నూతన అదనపు గది. అంగన్వాడి సెంటర్ ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులకు అందవలసిన విద్య మధ్యాహ్న భోజన సౌకర్యాలు విద్యార్థులకు చదువు పట్ల అవగాహన కల్పించి ప్రభుత్వ పాఠశాలలో చేరుటకు ఉపాధ్యాయులు సహకరించాలని సమయపాలన పాటించాలని తగు సూచనలు చేశారు హెూగాన కల్పించాలని నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి విశ్వనాథం. మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షట్కర్. వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్. ఎంపీపీ తనయుడు రమేష్ చౌహాన్.కౌన్సిలర్లు



వివేకానంద.హనుమాన్లు. సద్దాం.నాయకులు సుభాష్ గౌడ్. మనోహర్ ఉపాధ్యయులు .నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వి ఎస్ యూ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.

నెల్లూరు, వాస్తవ తెలంగాణ :కాకుటూరు విక్రమ సింహపురి యూనివర్సిటీ ప్రాంగణంలోని శ్రీ పొట్టి శ్రీరాములు భవనంలో సివి రామన్ సెమినార్ హాల్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జిఎం సుందర్ వల్లి ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపకులపతి గారు మాట్లాడుతూ న్యూయార్క్ నగరంలో అమెరికన్ సోషలిస్ట్ పార్టీ జాతీయ మహిళా దినోత్సవాన్ని 1909 ఫిబ్రవరి 28న జరుపుకుంది. కార్మిక కార్యకర్త థెరిసా మల్కెయిల్ ఆ రోజును ప్రతిపాదించారు. నగరంలోని రెడీమేడ్ గార్మెంట్స్ కార్మికులపై జరుగుతున్న అణచివేతను ఖండిస్తూ ప్రతి ఏడాది దినోత్సవాన్ని జరుపుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. అప్పుడు వారంతా నిర్దిష్టమైన తేదీ ఏదీ అనుకోలేదు. ఈ నేపథ్యంలో ఐక్యరాజ్య సమితి 1975, 1977లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించింది. సంబరాలు జరుపుకోవడం ప్రారంభమవగానే మార్చి 8ని అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా మహిళలంతా శాంతియుతంగా జీవించేందుకు చర్యలు తీసుకోవడానికి ఐక్యరాజ్య సమితి కట్టుబడి ఉందని ప్రకటించింది. ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడంతోపాటు ఒక కొత్త థీమ్ ను కూడా ప్రవేశపెడుతుంది. మహిళలు సాధించిన విజయాల గురించి మాట్లాడటమే కాకుండా, లింగ ఆధారిత భేదాలు, సమానత్వం లక్ష్యం, మహిళల హక్కులు మొదలైనవాటి గురించి కూడా అవగాహన కల్పిస్తారు. ఈ సంవత్సరం థీమ్ 'బుక్స్ అండ్ టెక్నాలజీ ఫర్ జెండర్ ఈక్వాలిటీ'.సాంఘిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక కార్యక్రమాల్లో స్త్రీ, పురుషులు సమానమేననే భావనను ప్రచారం చేస్తున్నారు.మహిళా దినోత్సవం రోజున, మీ తల్లి, మీతో పుట్టిన సోదరీమణులు మరియు మీ తోటి ఉద్యోగుల్లో ఉన్న మహిళలను అభినందించడం మరిచిపోవద్దు అన్నారు. కార్యక్రమంలో భాగంగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి.రామచంద్ర రెడ్డి గారు మాట్లాడుతూ మహిళని




గౌరవించాలి. వాళ్ళని తక్కువగా చూడడం, కించపరచడం లాంటివి చెయ్యకూడదు. వాళ్ళు కూడా మగవారిలానే చదువుకుంటున్నారు, ఉద్యోగాలు చేస్తున్నారు. ఇలా అందరినీ ఒకేలా విలువ కట్టాలి. అంతే కానీ ఒకరిని ఒకలా, మరొకరి ఒకలా చూడడం మానుకోవాలి. సమానమైన గౌరవం ఇవ్వడం సరిగ్గా విలువ కట్టడం లాంటివి పాటించాలి. అది నిజంగా చాల అవసరం అన్నారు. విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.విజయానంద కుమార్ బాబు గారు మాట్లాడుతూ... ఈ లోకంలో స్త్రీ లేకపోతే జననం లేదు. స్త్రీ లేకపోతే గమనం లేదు. స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు. స్త్రీ లేకపోతే అసలు సృష్టే లేదు. మరి.. మనల్ని కంటిపాపలా కాపాడే 'స్త్రీమూర్తి'ని స్మరించుకోవడం మన అందరి బాధ్యత. తల్లిగా లాలిస్తూ.. చెల్లిగా తోడుంటూ.. భార్యగా బాగోగులు చూస్తూ.. సేవకురాలిలా పనిచేస్తూ.. కుటుంబ భారాన్ని మోస్తూ... సర్వం త్యాగం చేస్తుంది మహిళ. అంతటి గొప్ప మహిళకు మనసారా ధన్యవాదాలు చెప్పుకునే సమయం ఇదే. అన్ని మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి. సుహాసిని, (గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ నెల్లూరు) సి.విజయ (జన విజ్ఞాన వేదిక) డాక్టర్ శీను నాయక్ (రామచంద్ర రెడ్డి హాస్పిటల్ నెల్లూరు) ఆచార్య అందే ప్రసాద్ ఐక్యూఎస్సీ కోఆర్డినేటర్, ఆచార్య సిహెచ్.విజయ ఉమెన్ సెల్ కన్వీనర్, డాక్టర్ మధుమతి, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ త్రివేణి, డాక్టర్ శ్రీ కన్నారావు, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

సూర్యాపేట టౌన్, గురువారము 07( వాస్తవ తెలంగాణ న్యూస్ ): గృహ కార్మికుల యూనియన్ తెలంగాణ స్టేట్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గృహ కార్మికుల యూనియన్ తెలంగాణ స్టేట్ జిల్లా కోఆర్డినేటర్ కాసా అనసూయ మాట్లాడుతూ మహిళలు లేనిది సృష్టి లేదని అన్నారు. మహిళలు ఎంతో సహనంతో తమ ఇంటిని సమాజాన్ని ,సన్మార్గంలో నడిపించడంలో ముందు వరుసలో ఉన్నారని అన్నారు. ఇండ్లలో పని చేసే గృహ కార్మికులు సమస్యల పరిష్కారం కోసం గృహ కార్మికుల యూనియన్ తెలంగాణ స్టేట్ అన్నివేళల్లో ముందు వరుసలో ఉంటుందని అన్నారు. ఇళ్లల్లో పనిచేసే గృహ కార్మికులకు రక్షణ కల్పించే విధంగా పాలకులు చట్టాలు తీసుకురావాలని కోరారు. కష్టాన్ని నమ్ముకుని ఇండ్లలో పని చేస్తూ జీవనం సాగించే గృహ కార్మికులను ప్రభుత్వం గుర్తించిప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరారు. గృహ కార్మికులకు ప్రభుత్వం ఈఎస్ఐ, పిఎఫ్



సౌకర్యం మంజూరు చేస్తూ వారానికి ఒకరోజు సెలవు దినం ఇచ్చే విధంగా చట్టాలు తీసుకురావాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా స-ుమారుగా 10 లక్షల మంది గృహ కార్మికులు పనిచేస్తున్నారని వారి సమస్యలను ప్రభుత్వం త్వరగా పరిష్కరించాలని అన్నారు.వారి పిల్లల చదువుల కోసం ప్రభుత్వం స్కాలర్షిప్ లను ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు పాల్వాయి సుహాసిని, ఉపాధ్యక్షురాలు అక్కినపల్లి పద్మ, జిల్లా కార్యదర్శి నిర్మల, చంద్రమ్మ, రాములమ్మ, జానమ్మ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెంటనే బహిరంగపరచాలి

**– ఎఐసిసి ఆధ్వర్యంలో బ్యాంక్ వద్ద నిర్వహించిన ధర్నాలో ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి**

సూర్యపేట టౌన్, గురువారము 07( వాస్తవ తెలంగాణ న్యూస్): కార్పొరేట్ కంపెనీలు రాజకీయ పార్టీలకు ఇచ్చే విరాళాల్లో గోప్యతను పాటించే ఎలక్ట్రోల్ బాండ్ల వివరాల్లో ప్రధాని నరేంద్ర మోడీ వేలకోట్ల దుర్వినియోగానికి పాల్పడి నల్లధనాన్ని దాచిపెట్టేందుకు ఎస్బిఐ ని వాడుకుంటున్నాడని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. ఎఐసిసి,పిసిసి పిలుపుమేరకు ఎలక్టరోల్ బాండ్ల వివరాలను బహిరంగపరచాలని డిమాండ్ చేస్తూ గురువారం స్థానిక ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ ఎదుట మహా ధర్నా నిర్వహించి మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉండగా సోనియాగాంధీ ఆర్టీఐ చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ఎలక్ట్రోల్ బాండ్ లకు ప్రాథమిక లబ్ధిదారుగా ఉన్న ఎస్బిఐ ని కార్పొరేట్ సంస్థల విరాళాలను ప్రజలకు చెప్పాలని న్యాయవాది ప్రశాంత్ భూషణ్ సుప్రీంకోర్టులో కేసు వేయడం జరిగిందన్నారు. మార్చి 6 వరకు వివరాలు తెలపాలని ఎస్బిఐని సుప్రీంకోర్టు ఆదేశించగా వివరాలు తెలుపకపోగా మళ్లీ గడువు కోరుతుందన్నారు. ఎలక్ట్రోల్ బాండ్ల ద్వారా వేలకోట్ల విరాళాలు వచ్చాయని దీనిపై కాంగ్రెస్ మొదటి నుంచి కొట్లాడుతుందన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ జూన్



30 వరకు ఎస్బిఐ తిరిగి గడువు కోరడం సరికాదన్నారు. సామాన్యుడికి రెండు లక్షలు అకౌంట్లో జమ అయితే ఐటీ నోటీసులు ఇచ్చే ఎస్బిఐ వేలకోట్ల అకౌంట్ల వివరాలను ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మే 30 తర్వాత ఎన్నికలు వస్తాయి మనలను ఎవరు ఏమి చేయలేరని అనుకుంటున్నారని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎస్బిఐ అధికారులపై చర్యలు తప్పవన్నారు. వెంటనే ఎలక్ట్రోల్ బాండ్ల సమాచారాన్ని బహిర్గత పరచాలని మోడీ,ఎస్బిఐ దిగివచ్చే వరకు తమ పోరాటం ఆగదనీ హెచ్చరించారు.

# ఘనంగా కక్కిరేణిలో మహిళా దినోత్సవం

రామన్నపేట – వాస్తవ తెలంగాణ న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని కక్కిరేణి గ్రామంలో గురువారం ఘనంగా మహిళా దినోత్సవం నిర్వహించారు. అనంతరం ఉపాధి కూలీలు ఫీల్డ్ అసిస్టెంట్ కె.ఉదయ్ ని ఘనంగా శాలువాతో సన్మానించారు. ఆర్థిక రంగంలో మహిళల పురోగతి దేశ ప్రగతి మహిళా సాధికారత మీద ఆధారపడి ఉంది.. మహిళా సాధికారత లేకుండా దేశ శ్రేయస్సును ఊహించలేం అంటే అతిశ-యోక్తి కాదు. మహిళా సాధికారత సాధించడానికి, ఆర్థికంగా మహిళలు బలోపేతం కావడానికి, దేశ ఆర్థిక రంగంలో మహిళలు కీలక భూమిక పోషించడానికి విధానాలలో మార్పులతో పాటు సామాజిక చైతన్యం, కుటుంబ ప్రోత్సాహం ఎంతో అవసరం. అని




తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు చిల్ల సునీత , నల్ల గంగమ్మ , ఎల్లమ్మ , కవిత సోమనబోయిన సువర్ణ , కళమ్మ , పద్మ, జోగు అండాలు, రజిత, తదితరులు పాల్గొన్నారు.

# అంతరజాతీయ మహిళ దినోత్సవం

1. మహిళలం మహిళలం మేమ్ మహరాణులం. వేరవనితలం తెంచేశాం, తుంచేశాం ధాన్యపు సంకెళ్లైనే తెంచేసాం వచ్చేశాం, వచ్చేశాం భానిస బ్రతుకుల చీకట్లను చేర్చుకుంటు వచ్చేశాం 2. మూడచారం, మతాచారం ఏదైన పోరాడేశాం వంటింటి చాకిరి, అత్తింటి ఏదైన శ్రీకృశాం విద్యకై విరామం లేని పోరాటమే చేసాం . హక్కులన్నింటిని పొందే హక్కునే సాదించేశాం.3, ఏ రంగమైన మా కందాలి, ఏ వృత్తిన మాకు వంగాలి చందమామ అయిన, గగనతలమైన, నడి సముద్రమే. అయిన మా ఆనవాలు కనబడాలి పాపం స్త్రీలు అనే మే జాలికభూర్లు మేమెందుకు వినాలి, అమ్మె స్త్రీలు అనే మీరనాలి . 4. సునీత విలియమ్స్ నుండి నిర్మలా సీతారామని హకు . మేడమ్ మేరి క్యూరి నుండి పొ కోనేరు హంపి వరకు ఇలా ఏ రంగమైన, మా. ముద్రనుచుసి మీరు ఉరిళ్ళిపడాలి . 5,వయస్సు, వావి, వరసా సంబందం .లేకుండా జరుగుతున్న శారీరక దాడులు (దాడులు ఆగాలి లేదంటే ఈ సృష్టినే ఆపేసి కాశీ మాతవై వతారమెత్తేసి ఉచ్చ, నీచం వదిలేస్తున్న మనవ వ్యగాలకు భుద్ధి 6 మేం మనుషులం మేం మనుషులం మానవ మనుగడను చనుబాల్లతో పోషించేస్తున్న మానవతామూర్తులం ప్రేమించు, గౌరవించు, ఆదరించు ఓ సమాజమా చేసేస్తాం ఈ భంలోకాన్ని నేను (స్త్రీ వాదిని కాదు సుమా! నేనుమానవతా వాదిని!



# ప్రాథమికోన్నత పాఠశాల ఏడాకులపల్లిలో స్వయంపాలన దినోత్సవం ఘనంగా



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి : జహీరాబాద్ ప్రాథమికోన్నత పాఠశాల ఏడాకులపల్లిలో స్వయంపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో ప్రధానోపాధ్యాయులు గా ప్రణయ్, ఉపాధ్యాయులుగా, నవీన్, జ్ఞానేశ్వర్, అఖిల్, ఇర్మియా, రాకేష్, హర్షిత, అక్షిత, ఇందిరా, సువర్ణ, కీర్తి, లు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులుగా నటించిన విద్యార్థులకు పాఠశాల తరపున బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడివప్ప ఉపాధ్యాయులు చంద్రశేఖర్, నరేందర్, పద్మ, అన్నపూర్ణ, పాఠశాల మాజీ చైర్మన్ నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఎస్ ఉచితంగా చేయాలని ధర్నా చేస్తే ఎమ్మెల్యే పై కేసు పెట్టిన డీ.సీ నీ సస్పెండ్ చేయాలి



వాస్తవ తెలంగాణ న్యూస్/అల్వాల్ (జిహెచ్ఎంసి): ప్రజాస్వామ్యంలో హక్కుల కోసం ధర్నా చేసే హక్కు పౌరులకు ఉంటుంది. అల్వాల్ సర్కిల్ డీసీ శ్రీనివాస్ రెడ్డిని సస్పెండ్ చేయాలని నాయకుల డిమాండ్ అల్వాల్ డివిజన్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితాకిశోర్

ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేయాలని దర్నాచేస్తే ఎమ్మెల్యేపై అల్వాల్ సర్కిల్ డీసీ శ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదు చేయడం చూస్తుంటే డీసీ కాంగ్రెస్ పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తున్నారని కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితాకిశోర్ తోపాటు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం అల్వాల్ డివిజన్ పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్లు నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేసా-మని వాగ్దానం చేసిందని అన్నారు. అధికారంలోకి వచ్చాక ఎస్ఆర్ఎ-స్కు డబ్బులు చెల్లించాలని 25 లక్షల మందికిపైగా కుటుంబాలపై ఆర్థిక భారం మోపడానికి ఆక్షేపిస్తున్నామని అన్నారు. బుధవారం అల్వాల్ సర్కిల్ డీసీ కార్యాలయం ముందు ధర్నా చేస్తుంటే ప్రభుత్వ వాహనంలో వచ్చిన డీసీ శ్రీనివాస్ రెడ్డి ధర్నా చేస్తున్న దళిత బడుగు వర్గాల నాయకులపైకి వాహనం దూసుకని రావడంతో పాటు హత్యయత్నానికి పాల్పడడం అధికారి చర్యలు సరికాదని అన్నారు. ప్రభుత్వం పరిస్థితులను క్షణంగా పరిశీలించి వెంటనే డీసీ శ్రీనివాస్ రెడ్డిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితాకిశోర్, ఢిల్లీ పరమేష్, వియన్ రాజు, డోలి రమేష్, శ్రీనివాస్, రాపర్తి చంద్రశేఖర్, ఎర్రోళ్ల రాజు, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించారు అపర్ణ

సంగారెడ్డి జిల్లా సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్: సదాశివపేట మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించారు శివరాజ్ పటేల్ టిఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది




# సంగారెడ్డిలో వీగిపోయిన అవిశ్వాసం.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి. టీ మాణిక్యం :సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఆర్డిఓ వసంతకుమారి ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు. సమావేశానికి కౌన్సిలర్లు ఎవరూ రాకపోవడంతో చైర్పర్సన్ విజయలక్ష్మిపై అవిశ్వాస తీర్మానం విరిగిపోయినట్లు ఆర్డిఓ ప్రకటించారు. అందులో కౌన్సిలర్ విజేందర్రెడ్డి మాట్లాడుతూ నాలుగు నెలల నుండి ఏ ఒక్క మీటింగ్ పెట్టలేదు టిఆర్ఎస్ కు సంబంధించి 24 మందిని మున్సిపల్ చైర్మన్ లకు ఇబ్బంది పెట్టిన సంవత్సరం క్రితం క్రిందట చెప్పినాము అవిశ్వాసం పెట్టిన వారు రాలేకపోయినారు టిఆర్ఎస్ వాళ్ళే 17 మందిని ఉన్నాము



మిగతావారు రాలేదు. అందరము టిఆర్ఎస్ చైర్మన్ ను చేద్దాము అనుకున్నాము కానీ స్వార్థ ప్రయోజనాల కోసం మిగతా కౌన్సిలర్లు రాలేదు.

# సంగారెడ్డిలో జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం : సంగారెడ్డి పట్టణంలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మహిళా ఉద్యోగులకు వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అదేవిధంగా మహిళలు కేక్ కట్ చేసి తమ ఆనంద సంబరాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి సీఈవో బ్యాంక్ మహిళా ఉద్యోగులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.

# ఇవిద్యుత్ వాహనాల సాంకేతిక బ్రేక్ పరీక్షలు

నర్సాపూర్,వాస్తవ తెలంగాణ// నర్సాపూర్ బి వి ఆర్ ఐ టి కళాశాలలో గత రెండు రోజుల నుండి జరుగుతున్న ఇ విద్యుత్ వాహనాల పోటీలలో రెండవ రోజు శనివారం సాంకేతిక బ్రేక్ నియంత్రిత ట్రాయల్స్ లో ధ్రువీకరణ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దుబే మాట్లాడుతూ, బివి రాజు ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న బాజా సైండియా పోటీలలో దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల నుంచి 2450 మంది విద్యార్థులు అధ్యాపకులు ఈ పోటీల్లో పాల్గొనడం జరిగిందని అన్నారు. ఈ పోటీలు 17వ ఎడిషన్ విష్ణు మోటార్స్ స్పోర్ట్స్ సహకారంతో బివి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో నిర్వహించ పడుతున్నాయని సంజయ్ దూబే తెలిపారు. ఈ పోటీలలో అత్యధికంగా మహారాష్ట్ర నుంచి 21 జట్లు పాల్గొన్నాయని జాతీయస్థాయిలో 71 జట్లు పాల్గొనడం దక్షిణ భారత స్థాయిలో మొదటి పోటీ పరీక్ష కావడం విశేషం అన్నారు రెండవ రోజు జరిగిన పోటీలలో ప్రతి వాహనం బ్రేక్ పరీక్షలు, సాంకేతిక మూల్యాంకనం, షాక్ అబ్జర్వ్ వర్స్, డైనమిక్ సంఘటనలు, ధ్రువీకరణ ఈవెంట్స్, ఖర్చు ఆర్థిక ఫైనాన్స్, డిజైన్ ఈవెంట్, ఫైనల్స్ ఇన్నోవేషన్స్, ద్రోణాచార్య కార్యక్రమాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ లక్ష్మీప్రసాద్, ప్రిన్సిపాల్ సంజయ్ దుబే, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ రిలేషన్స్ డ్ర సతీష్ చంద్ర పరుచూరి,




విష్ణు మోటార్ స్పోర్ట్స్ మేనేజర్ మనోనీత్ కుమార్, డీజీఎం కాంతారావు,డాక్టర్ కే సి వొర, ఎస్ బాలరాజ్ బజాజ్ సైన్ ఇండియా డాక్టర్ అరుణ్ అవురా, హీరో మోటో కార్స్ కంపెనీ సిటిఓ, మేనేజర్ బాపిరాజు అశోక్ రెడ్డి సురేష్ నిర్వాహకులు బజాజ్ విద్యార్థులు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ వివాహ వేడుకలకు అభినందనలు తెలిపిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

సదాశివపేట్ వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా, సదాశివపేట పట్టణంలో స్థానిక కార్యాలయంలో న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ వివాహ వేడుకలకు అభినందనలు తెలిపిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రశంస పత్రాన్ని దృష్టిలో ఉంచుకొని పలు ప్రాంతాల నాయకులు ,యూనియన్ లీడర్లు,జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు ప్రత్యేకంగా భారత చైతన్య య-ువజన పార్టీ సంగారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేసిన న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ కు శాలువాలతో ఘనంగా సత్కరించి నరేంద్ర మోడీ అభినందనలు పొందిన వ్యక్తిగా అభినందనలు తెలియజేశారు. తదనంతరం వికారాబాద్ జిల్లా,మోమిన్ పెట్ మండలం బిజెపి కార్యదర్శి రాఘవ రెడ్డి గారు మాట్లాడుతూ భారతదేశ ప్రధానమంత్రి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ వివాహ వేడుకలను దృష్టిలో ఉంచుకొని అభినందిస్తూ ప్రత్యేకంగా ప్రశంస పత్రాన్ని పంపించడం చాలా ఆనందించదగ్గ విషయమని అందుకు ఈరోజు అందరం గర్వపడుతున్నామని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకొని భారత చైతన్య యువజన పార్టీ సంగారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేసిన న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఫిబ్రవరి 14, 2024 నాడు వివాహమునకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు హాజరు అగుటకు సమయం లేనందున స్వయంగా ప్రధానమంత్రి స్వాతంత్ర సమరయోధుడు కీర్తిశేషులు కోవూరి మొగులయ్య గౌడ్ సతీమణి కోవూరి మాణమ్మ కుటుంబాన్ని గౌరవించి ప్రత్యేకంగా నూతన వధువరులు న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ , జ్యోతి గార్లను ఆశీర్వదిస్తూ సుఖ సంతోషాలతో జీవించాలని




ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాతపూర్వకంగా లేఖను పంపించడం ఎంతో ఆనందదాయకంగా ఉందని భారత చైతన్య యువజన పార్టీ సంగారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేసిన న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ సతీమణి జ్యోతి మరియు స్వాతంత్ర సమరయోధుని కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా మోడీ గారికి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ఫిబ్రవరి 14 వివాహ వేడుకల్లో పాల్గొన్న గ్రామ నాయకులకు, మండల నాయకులకు, నియోజకవర్గ నాయకులకు, జిల్లా నాయకులకు, తెలంగాణ రాష్ట్ర నాయకులకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో అఖిలభారత క్షత్రియ మహాసభ తెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఠాకూర్ ప్రభు సింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మణ్, కరాటే మాస్టర్ %డ% ఆర్ఎస్ఎస్ కార్యకర్త అశోక్, బీసీవై పార్టీ జిల్లా నాయకులు ఎర్ర విగ్నేష్ గౌడ్, ఆర్ఎంపీ డాక్టర్ గోపాల్ నేత, ఆర్టీసీ కంట్రోలర్ మల్లేశం గౌడ్, జిల్లా బీసీ నాయకులు జి శంకర్ గౌడ్ మరియు ప్రముఖులు పాల్గొన్నారు.

# సమాజం నుండి పొందినది తిరిగి సమాజానికి చెల్లించాలి.

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్: డి.అంజయ్య, మండల విద్యాధికారి, ఈరోజు సదాశివపేట పట్టణంలోని సిద్ధాపూర్ కాలనీలో ఉన్న కస్తూరిబా బాలిక పాఠశాలలో 40 మంది 10వ తరగతి బాలికలకు పరీక్ష ప్యాడ్స్ మరియు పెన్నులను మన సమాజం ఫౌండేషన్ సంస్థ వారు అందించారని మండల విద్యాధికారి డి. అంజయ్య తెలిపారు. మన సమాజం ఫౌండేషన్ సభ్యులను మండల విద్యాధికారి అభినందించారు. మనం సమాజం నుండి పొందినది ప్రతి వారి తిరిగి సమాజాన్ని చెల్లించాలి. పే బ్యాక్ టు సొసైటీ. విద్యార్థులు బాగా చదివి 100% ఫలితాలు తీసుకురావాలి. 40 మంది 10వ పరీక్షలు ఈనెల 18 వ్రాస్తున్నారు. ఈ కార్యక్రమంలో మన సమాజం ఫౌండేషన్ సంస్థ నిర్వాహకులు మహేష్ స్వామి, సభ్యులు కేజీబీవీ.ఎస్.ఓ లలిత, సిఆర్పి రాజేశ్వర్ మరియు సిఆర్పిలు



పాల్గొన్నారు. శ్రీ.డి.అంజయ్య, మండల విద్యాధికారి, సదాశివపేట,పుల్కల్ మరియు చౌటాకూర్ మండలాలు.

# రేవంత్ రెడ్డి ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాలి హరీష్ రావు.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :పాలమూరు పరిస్థితిని మార్చిన ఘనత బి ఆర్ ఎస్ పార్టీదేనని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పేర్కొన్నారు. సంగారెడ్డి పట్టణంలో నీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 2014కు ముందు పాలమూరు పరిస్థితి ఏంటి ప్రస్తుత పరిస్థితి ఏంటి అని ప్రశ్నలపై సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకప్పుడు కాంగ్రెస్, మరియు టిడిపి, శాపాల పుణ్యమే పాలమూరు వెనుకబాటు కారణమని పేర్కొన్నారు.



# సంగారెడ్డి జిల్లా: కల్లుగీత రక్షణకు నిధులు కేటాయించాలని డిమాండ్




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి బీమాణిక్యం :కల్గీత రక్షణ కోసం ప్రభుత్వం నిధులు కేటాయించాలని కల్లగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆశన్న గౌడ్ డిమాండ్ చేశారు. సంగారెడ్డి లోని ప్రజాసంఘాల కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు ఆయన మాట్లాడుతూ కల్లుగీత కార్పొరేషన్కు 15 కోట్లు విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ నాయకులు పాల్గొన్నారు

## సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా.

సంగారెడ్డి వాసవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :బిజెపి పార్టీకి చెందిన ఎలక్ట్రిక్ బాండ్ల వివరాలు వెల్లడించేందుకు నిరాకరించిన ఎస్బిఐ బ్యాంక్ అధికారులకు నిరాశనంగా ఆ బ్యాంకు ముందు కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. టి పి సి సి కార్యదర్శి తో పాజి అనంతకృష్ణ మాట్లాడుతూ ఏఐసీసీ పిలుపుమేరకు బ్యాంకు ముందు ధర్నా నిర్వహించినట్లు తెలిపారు ధర్, పట్టణ అధ్యక్షుడు జార్జి, కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ పాల్గొన్నారు



# సాయి రిషి విద్యాలయ మాతృమందిర్ పాఠశాల 20వ సంవత్సర వేడుకలు

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: స్థానిక పవరహౌజ్ కాలనీలోని సాయి రిషి విద్యాలయ మాతృమందిర్ పాఠశాల 20వ సంవత్సర వేడుకలు మార్కండేయ కాలనీ శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ జీ వన్ జనరల్ మేనేజర్ సిహెచ్ శ్రీనివాస్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ పాఠశాలలో నేర్పిస్తున్నటువంటి సాంప్రదాయాలు ప్రాణామాయం మరియు మెడిటేషన్ వంటి పిల్లలను మెచ్చుకున్నారు. సింగరేణి యా-జమాన్యం తరఫున 20 సంవత్సర శుభాకాంక్షలు కూడా తెలిపారు. ఈ కార్యక్రమానికి తస్మా గౌరవ సభ్యులు హాజ-రయ్యారు. రామగుండం ట్రస్మా అధ్యక్షులు శ్రీ సాంబారావు మాట్లాడుతూ పిల్లలు చిన్నప్పుడే నుండే సాంప్రదాయం పద్ధతులను నేర్పిస్తుంటే పాఠశాల యాజమాన్యాన్ని పాఠశాలని మెచ్చుకున్నారు. ఇంతే కాకుండా సాయి రిషి విద్యాలయ మాతృ మందిర్ పాఠశాల ఇంకా ఎన్నో వార్షిక వేడుకలు జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. మరియు స్థానిక ఏడవ డివిజన్ కార్పొరేటర్ రమాదేవి శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ పిల్లలు ఉన్న అలా నైపుణ్యాన్ని మెచ్చుకున్నారు. మరియు యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పాఠశాల కరస్పాండెంట్ సంధ్యారాణి సంధ్యమ్మ మాట్లాడుతూ పిల్లల్లో ఉన్నటువంటి సృజనాత్మకరణం కలను మెచ్చుకున్నారు పిల్లలకు సాంస్కృతి సాంప్రదాయాలను మరియు క్రమశిక్షణ నేర్పిస్తూ వారిని భవిష్యత్తులో ఉన్నంత పౌరులుగా




తీర్చిదిద్దుతూ అదేవిధంగా పిల్లల తల్లిదండ్రులకు కూడా శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా పాఠశాలలో అందరూ ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను కూడా జరుపుకున్నారు. మరియు ప్రధానోపాధ్యాయులు %చీ%. లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పాఠశాల మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028